నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 303 | గురువారం,26 మార్చి 2026 | పేజీలు - 8 | వెల : 3/-




# నేడు గుంటూరుకు సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : **వాస్తవ తెలంగాణ:** సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఏపీలోని గుంటూరుకు వెళ్లనున్నారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కూతురు వివాహానికి హాజరుకానున్నారు. హెలికాప్టర్ ద్వారా బేగంపేట నుండి గన్నవరం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గంలో వివాహ వేడుకకువ వెళ్లనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కూడా పాల్గొననున్నట్లు సమాచారం. ఈ పర్యటన తర్వత సీఎం రేవంత్ హైదరాబాద్ చేరుకొని అసెంబ్లీ సమావేశాలకు హాజరవనున్నట్లు తెలుస్తోంది.

# ఏఐఏడీఎంకే 169..బీజేపీ 65 స్థానాలు



హైదరాబాద్:**వాస్తవ తెలంగాణ:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏఐఏడీఎంకే బీజేపీలుకలిసి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో పొత్తులో భాగంగా ఏఐఏడీఎంకే 169 స్థానాల్లో పోటీ చేస్తుండగా, బీజేపీ 65 స్థానాల్లో బరిలోకి దిగుతుంది. ఈ మేరకు బుధవారం అధికారికంగా ఆయా పార్టీల నేతలు ప్రకటన విడుదల చేశారు. 234 అసెంబ్లీ స్థానాలకు ఇరు పార్టీలు చర్చల మీద చర్చలు సాగించి ఎట్టకేలకు ఏకతాటిపైకి వచ్చాయి. తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది, మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (ఎస్పీఏ) మరియు ఏఐఏడీఎంకే నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) మధ్య ఉ ంటుందని అంచనా. డీఎంకేలో కాంగ్రెస్, డీఎండీకే, వీసీకే కూడా భాగస్వాములుగా ఉన్నాయి. ఎన్డీఏలో బీజేపీ, పట్టాలి మక్కల్ కచ్చి (పీఎంకే) మిత్రపక్షాలుగా ఉన్నాయి. నటుడు, రాజకీయ నాయకుడు అయిన విజయ్, టీవీకే పార్టీతో ఎన్నికల బరిలోకి దిగనున్నారు. దీంతో తమిళనాడు అసెంబ్లీ ఈసారి రసవత్తరంగా సాగనున్నాయి. ఆయా పార్టీల ఎన్నికల పోరు త్రిముఖ పోటీ తలపిస్తోంది.



# ఇంధన.. సంక్షోభం!

## కుప్పకూలిన ఆయిల్ సామ్రాజ్యాలు

- ఖతార్ నుంచి రష్యా వరకూ ఇదే పరిస్థితి
- ప్రపంచం ఎన్నడూ చూడని విపరీతాలు
- రష్యా-ఉక్రెయిన్ ఘర్షణలు, దాడులు
- అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం..
- మూతపడ్డ హర్మూజ్ జలసంధి
- వరల్డ్‌లోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ కాంప్లెక్స్‌పై ఇరాన్ దాడి
- సౌదీ అరెబియాలోని క్రూడ్ ఆయిల్ కేంద్రాలపై దాడులు
- అమెరికాలోని రిఫైనరీలో భారీ పేలుడు
- పలు దేశాలకు నిలిచిపోయిన క్రూడ్ ఆయిల్ దిగుమతి
- ఫలితంగా పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత
- బంకుల ముందు పెద్ద ఎత్తున వాహనదారుల క్యూ

5




## ఒక్కొక్కటిగా మూతపడుతున్న బంకులు

ప్రస్తుతం ప్రపంచం మునుపెన్నడూ చూడని అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఒకవైపు మిడిల్ ఈస్ట్ యుద్ధం..మరోవైపు రష్యా–ఉక్రెయిన్ ఘర్షణలు, అమెరికాలో ప్రమాదాలు వెరసి గ్లోబల్ ఎనర్జీ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. దీంతో మార్చి నెలలో రోజుకు దాదాపు 8 మిలియన్ బ్యారెల్స్ క్రూడ్ షార్టేజీ ఏర్పడిందని అంతర్జాతీయ ఇంధన సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుత సంక్షోభానికి గల ప్రధాన కారణాలను దేశాల వారీగా ఏ స్థాయిలో ఉన్నాయి ఇప్పుడు తెలుసుకుందాం..

మధ్యప్రాచ్యంలో ఫిబ్రవరి 28న మొదలైన ఉద్రిక్తతలు మార్చి 1820 మధ్య పతాక స్థాయికి చేరాయి. ఇజ్రాయెల్ దాడికి ప్రతిచర్యగా ఇరాన్ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని కీలక ఇంధన కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేపట్టింది. అంతటితో ఆగని ఇరాన్.. ప్రపంచ చమురు సరఫరాలో 20% వాటా ఉన్న హర్మూజ్ జలసంధి మార్గాన్ని మూసివేయడంతో సరఫరా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది.

**వాస్తవ తెలంగాణ:**





- చంద్రుడిపై జెండా పాతేద్దాం..

3

# జాబిల్లిపైకి.. జర్నీ!

## ఇక చందమామ టూరిజం

- మూన్ దక్షిణ ధ్రువంపై అంతరిక్ష కేంద్రం ఏర్పాటు
- అక్కడే శాశ్వత నిర్మాణాలకు నిర్ణయం
- సామాన్యులకు చంద్రయాన్‌కు వెళ్లే అవకాశం
- భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించిన నాసా
- 2027నుంచి ప్రతినెలా చంద్రుడిపైకి యాత్రలు

**వాస్తవ తెలంగాణ:** అంతరిక్ష అన్వేషణలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ అమెరికా అంతరిక్ష ప్రయోగ సంస్థ నాసా సంచలన ప్రణాళికలను ప్రకటిం చింది. ఇక చంద్రుడిపై కేవలం అడుగు పెట్టడమే కాదు.. అక్కడే నివసించే యుగానికి శ్రీకారం చుడుతోంది. భూమి వెలుపల శాశ్వత మానవ నివాసం కలను నిజం చేయాలనే లక్ష్యంతో నాసా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోంది. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో అత్యాధునిక పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

# కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేస్తాం



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ:** బీసీల కోసం ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టంచేశారు. శాసనమండలి లో మంగళవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా బీఆర్ఎస్ నేత మధుసూదనాచారి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. బీసీ కార్పొరేషన్లను బలోపేతం చేస్తామనీ, కళ్యాణలక్ష్మికి ఒక్క కేసు కూడా పెండింగ్‌లో లేదనీ, గ్రీన్ చానెల్ ద్వారా క్లియర్ చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆత్మగౌరవ భవనాలకు నిధులను కేటాయించి పూర్తి చేస్తామని తెలిపారు. విదేశీ స్కాలర్‌షిప్‌ల సంఖ్యను 300 నుంచి 700కు పెంచినట్టు చెప్పారు. బీసీ సబ్‌ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు. సంచార జాతులకు కార్పొరేషన్ ఏర్పాటు అంశం పరిశీలనలో ఉందని మంత్రి వెల్లడించారు.మధుసూదనాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని విమ ర్శించారు. నిధులు తక్కువ కేటాయించి అందులో 10శాతం కూడా ఖర్చు చేయలేదని విమర్శిం చారు. సభ్యులు బండా ప్రకాష్ మాట్లాడుతూ బీసీ సబ్ ప్లాన్ చట్టం తెస్తారా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. సభ్యులు తీన్మార్ మల్లన్న మాట్లా డుతూ బీసీలకు పదేండ్లు కేటాయించిన నిధులను గత బీఆర్ఎస్ సర్కార్ ఖర్చు చేయలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని విమర్శించారు. సభ్యులు ఎల్.రమణ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 బడ్జెట్లలో బీసీలకు కేటాయించిన నిధుల్లో ఒక శాతం కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బదులిస్తూ, కాంగ్రెస్ సామాజిక న్యాయానికి ఛాంపియన్ అనీ, బీసీలకిచ్చిన హామీలన్ని అమలు చేస్తామని చెప్పారు. దీంతో శాంతించని బీఆర్ఎస్ సభ్యులు బీసీలకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. మరో ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ, గతంతో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెరిగాయన్న దాంట్లో వాస్తవం లేదని తెలిపారు. రోడ్డు భద్రతా కార్యక్రమాలతో అవగాహనా కల్పిస్తున్నామనీ, కొత్తగా నమోదయ్యే వాహనాలపై రోడ్డు సేఫ్టీ సెస్సును ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఇంకో ప్రశ్నకు ఆయన, పాత వాహనాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వ రుణ బాధ్యతల మాఫీని, పన్ను రాయితీలను కల్పిస్తూ స్క్రాపింగ్ పాలసీని అమలు చేస్తున్నట్టు తెలిపారు.

# పాలకుల వివక్ష కు వ్యతిరేకంగా...

- –కదంతొక్కిన కలం కార్మికులు
- ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి
- –జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్
- –విజయవంతంగా ఛలో హైదరాబాద్
- –వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన
- –టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య





**హైదరాబాద్,మార్చి 25: వాస్తవ తెలంగాణ:** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅండ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలి స్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో– కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో– కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# అపిటోరియా ఫార్మాలో భద్రతా ప్రమాణాలు సంతృప్తికరం

**సంగారెడ్డి జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్‌హొగారీ శంకర్**
**అపిటోరియా ఫార్మాలో ఘనంగా 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలు**






**కుత్బుల్లాపూర్ : వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ఐడీఏ పాశమైలారంలోని అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ (యూనిట్–5)లో 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం (మార్చి 24, 2026) నాడు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్‌హొగారీ శంకర్‌హొముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రతా ప్రమాణాల విషయంలో అపిటోరియా యాజమాన్యం తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ఏదైనా పని గురించి సరైన అవగాహన లేనప్పుడు సొంత నిర్ణయాలు తీసుకోవద్దు. అర్థం కాని పనిని వెంటనే సూపర్‌వైజర్‌ను అడిగి తెలుసుకోవాలి. అవగాహన లేని పనులకు దూరంగా ఉండటమే ప్రాణ రక్షణకు మార్గం" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైట్ హెడ్ (వైస్ ప్రెసిడెంట్ – ఆపరేషన్స్)హొశ్రీ నాగ శేషయ్య, కార్పొరేట్ ఈహెచ్ఎస్ (జునూ) హెడ్ (సీనియర్ వైస్ ప్రెసిడెంట్)హొశ్రీ తపస్ సాహా, క్లస్టర్ ఈహెచ్ఎస్ హెడ్ (జనరల్ మేనేజర్)హొశ్రీ అమర్ కుడాలేహొమరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ భద్రతా పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో కంపెనీ ఉద్యోగులు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థోపెడిక్ వైద్యరంగంలో విప్లవాత్మక పానోస్కోపీ టెక్నాలజీకి భారత్ స్వాగతం



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /.** భారతదేశంలోనే మొదటిసారిగా పానోస్కోపీ టెక్నాలజీ కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్లో భారతదేశంలో విప్లవాత్మక పానోస్కోపీ టెక్నాలజీ ప్రారంభిస్తూ ఆర్థోపెడిక్ వైద్యరంగంలో ఒక చారిత్రాత్మక మైలురాయిని నమోదు చేశారు. ఈ ఆధునిక టెక్నాలజీ సాయంతో భుజం, మోచేతు, మణికట్టు, మోకాలు వంటి చికిత్సల్లో మార్పులు తీసుకురావడమే కాకుండా లిగమెంట్ చీలికలు, కండరాల గాయాలు, టెండన్ సమస్యలు వంటి క్రీడా గాయాల నిర్వాహణను మరింత సమర్థవంతంగా మార్చనుంచి ఈ టెక్నాలజి. ఈ సందర్భంగా బుధవారం బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్లోనిర్వహించిన విలేకరుల సమావేశంలో " పానోస్కోపీ" టెక్నాలజీని అధికారికంగా భారతదేశంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ చైర్మన్, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వి. గురవారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ ఆర్థోస్కోపీ పద్ధతి ఉపయోగకరమైనది అయినప్పటికీ, దాని పరిమిత దృశ్య పరిధి కారణంగా కొన్ని సందర్భాల్లో లోతైన లేదా క్లిష్టమైన సంధి గాయాలను గుర్తించడం కష్టమవుతుందని తెలిపారు. పానోస్కోపీ టెక్నాలజీ ద్వారా విస్తృతమైన వీక్షణ లభిస్తుందని, సంధి ప్రతి మూలను స్పష్టంగా పరిశీలించి, ఖచ్చితమైన నిర్ధారణతో మెరుగైన శస్త్రచికిత్స ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ షోల్డర్ సర్జరీ మరియు స్పోర్ట్స్ సర్జరీ విభాగం డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పానోస్కోపీ టెక్నాలజీ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందని తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా ఇంతవరకు గుర్తించని గాయాలను సులభంగా గుర్తించి, క్లిష్టమైన శస్త్రచికిత్సలను అధిక ఖచ్చితత్వంతో నిర్వహించవచ్చని వివరించారు. భుజం డిస్లోకేషన్స్, రోటేటర్ ఖఫ్ చీలికలు, ఫ్రోజన్ షోల్డర్, టెన్నిస్ ఎల్బో, మోకాలి లిగమెంట్ గాయాలు వంటి సమస్యల చికిత్సలో ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా రోగులు కోలుకునే సమయం పెరగడంతో పాటు, దీర్ఘకాలిక ఫలితాలు మెరుగుపడతాయన్నారు. పానోస్కోపీ టెక్నాలజీతో జాయింట్లలో ఉన్న బ్లైండ్ స్పాట్స్ (లోతైన గాయాలను) తొలగించడం ఇప్పటివరకు ఉన్న పద్ధతులపై స్పష్టమైన ఆధిక్యతను చూపుతుంది. ఇది సంధి అంతర్భాగాన్ని సమగ్రంగా చూపించడం వల్ల చిన్న తరహా లేదా లోపలి గాయాలను కూడా ఖచ్చితంగా గుర్తించి చికిత్స చేయడానికి సహాయపడుతుంది. ఫలితంగా మరింత ఖచ్చితమైన శస్త్రచికిత్సలు, మెరుగైన రోగి సంరక్షణ సాధ్యమవుతుంది. సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఎప్పటికప్పుడు ఆధునిక వైద్య సాంకేతికతలను అందిపుచ్చుకుంటూ ముందంజలో నిలుస్తూ, ఈ పానోస్కోపీ టెక్నాలజీని భారతదేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టడం గర్వకరణంగా బావిస్తోంది. ప్రపంచ స్థాయి ఆర్థోపెడిక్ చికిత్సను అందించాలనే తమ కృషికి ఇది మరింత బలపరుస్తుంది.

# "కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు"

**–బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్నపల్లి తండా ఇండస్ట్రీ ఏరియా" రెడీమిక్స్ కంపెనీ"లో అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం లేకుండా అజిత్ కుమార్ సింగ్ ని, డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... రెడీమిక్స్ సెక్యూరిటీ వర్కర్ అజిత్ కుమార్ సింగ్ కి సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/– వేల "పిఐపిఎల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వాళ్ళు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేసుకుంటూ అజిత్ కుమార్ సింగ్ ని పట్టించుకోకపోవడం జరిగింది... అజిత్ కుమార్ సింగ్ రెడీ మిక్స్ సెక్యూరిటీ వర్కర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ అజిత్ కుమార్ సింగ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, "శేర్లింగంపల్లి గోపన్నపల్లి తాండ రెడీమిక్స్ కంపెనీ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ వర్కర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, అజిత్ కుమార్ సింగ్ కి మొత్తం సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/– వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# మేడ్చల్‌లో శ్రీరామ నవమి వేడుకలకు సర్వపక్ష ఆహ్వానం





మేడ్చల్ లోని ప్రముఖ నాయకులను కలిసి ఆహ్వాన పత్రాలు అందజేసిన చైతన్య యువజన సంఘం

**మేడ్చల్ వాసవ తెలంగాణ డైలీ న్యూస్** మేడ్చల్ పట్టణంలో జరగనున్న శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చైతన్య యువజన సంఘం సభ్యులు చురుకుగా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఆయన పెద్ద కుమారుడు చామకూర మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జంగా (వజ్రేష్) యాదవ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మార్రీ రాజశేఖర్ రెడ్డి తదితర ప్రముఖ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీరామ నవమి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. అదేవిధంగా, ఈ శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని రామన్న గారి రాఘవేందర్ గౌడ్ మరియు ఆయన సతీమణి వాణి దంపతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఆహ్వానాన్ని స్వీకరించి, ఉత్సవాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సర్వపక్ష సమన్వయంతో వేడుకలను నిర్వహించడం ద్వారా సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువజన సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో పాటు సాంఘిక సమగ్రతను పెంపొందించేలా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# రాజన్న టీమ్ ఫిర్యాదుతో హుటాహుటిన సమస్యలకు పరిష్కారం చూపిన డీసీ చాముండేశ్వరి




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ఎల్లమ్మ బండ భారతి విద్యాలయ స్కూల్ వద్ద ఉన్న కమ్యూనిటీ హాలు కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి వారి సొంత రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు వేసుకొని సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని, మరియు యు పి హెచ్ సి సెంటర్ వద్ద పేరుకుపోయిన మట్టి వల్ల వచ్చే పేషెంట్లు మరియు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి ఆల్విన్ కాలనీ సర్కిల్ డిసి ఛాముండేశ్వరి కి ఫిర్యాదు చేయగా. డిసి చాముండేశ్వరి వెంటనే చర్యలు చేపట్టి అధికారులను ఆదేశించి కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న ఫ్లెక్సీలు తొలగించడం జరిగింది. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే యు పి హెచ్ సి వద్ద పేరుకుపోయి ఉన్న మట్టిని తొలగించడం జరిగింది. ప్రజావాణిలో కంప్లైంట్ ఇచ్చిన వెంటనే స్పందించి త్వరితగతిన కమ్యూనిటీ హాల్ మరియు యు పి హెచ్ సి వద్ద ఉన్న మట్టిని తొలగించినందున స్థానికులు డిసి చాముండేశ్వరి పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాలు ఎల్లమ్మబండలో గల అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో అన్ని కాలనీల సభ్యులు డి సి చాముండేశ్వరి కి మరియు రాజన్న టీమ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# 100 రోజుల ప్రజాపాలనలో భాగంగా వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా మెడికల్ క్యాంప్

**గైనకాలజీ, పీడియాట్రిక్స్ సహా పలు విభాగాల సేవలు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ డా. తేజశ్రీ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహణ: నిపుణుల ద్వారా రోగులకు వైద్య పరీక్షలు**



**వాస్తవ తెలంగాణ:** ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 25 జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, డీఎంహెచ్ఓ సుజాత, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్ సందర్శించి నిర్వహణ, వైద్య సేవలను పరిశీలించారు. శిబిరంలో గైనకాలజీ విభాగానికి డా. భారతి రాణి, పీడియాట్రిక్స్‌కు డా. పూర్ణచందర్, ఆర్థోపెడిక్స్‌కు డా. భారత్, నేత్ర వైద్యానికి డా. సుజాత, దంత వైద్యానికి డా. లావణ్య సేవలు అందించారు. జనరల్ మెడిసిన్ విభాగంలో డా. ఇమ్తియాజ్ అలీ రోగులను పరీక్షించి చికిత్స అందించారు కాగా డా. తేజశ్రీ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించగా, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేయడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, సర్పంచ్ బండమీది కవిత గోపి ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్, గొల్ల తిరుపతి స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సేవలో కటారి

**వాస్తవ తెలంగాణ:** ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 25 జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమాట్ల – బొంకూర్ గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతర మహోత్సవంలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీర్థ ప్రసాదాలు స్వీకరించిన గొల్లపల్లి మండల మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు ఈ కార్యక్రమంలో వెనుగుమట్ల, బొంకూర్ గ్రామ సర్పంచ్ లు నక్క స్రవంతి-జమలకర్ , ముల్కల శ్రీనివాస్, ఛందోలి సర్పంచ్ జక్కుల పావని-దస్తగిరి ఉప సర్పంచ్ దొనకొండ గంగాధర్, వెనుగుమాట్ల ఉప సర్పంచ్ స్వామి గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లాల గోపాలరెడ్డి,గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్ రావు,మాదాసు గంగారాం, మనోహర్ రావు, మండల కాంగ్రెస్ నాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి, రఘుపతి గౌడ్, తిరుపతి, నవీన్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

**వాస్తవ తెలంగాణ:** సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25. సూర్యాపేట జిల్లా విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం రవి మహల్ ఫంక్షన్ హాల్ లో స్పందన డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు. యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలన్నారు. డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతంది అన్నారు. ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలియజేయవద్దన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం కి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సైదారావు, చైర్మన్ వాసుదేవరావు, శర్మ, వేణు, వివిధ కాలేజీల కరస్పాండెంట్స్ వెంకటరెడ్డి, మాధవరెడ్డి, సత్యంబాబు, భగవాన్ రెడ్డి, బాలగౌడ్, సోమిరెడ్డి, లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరశురాం, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్‌ను అభినందించిన ఎస్పీ

**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 25 : జమ్మూలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ (ఖోఖో) పోటీల్లో తెలంగాణ పోలీస్ తరఫున పాల్గొని కాంస్య పతకం సాధించిన రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం అభినందించారు. జమ్మూ, కాశ్మీర్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ (ఖోఖో) పోటీలలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ తరఫున జగిత్యాల జిల్లా నుండి పాల్గొన్న రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ విశేష ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ రమేష్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలలో తెలంగాణ పోలీస్ తరుపున పాల్గొని విజయాన్ని సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



• చంద్రుడిపై జెండా పాతేద్దాం

# జాబిల్లిపైకి.. జర్నీ!

## ఇకమీదట చందమామ టూరిజం

- మూన్ దక్షిణ ధ్రువంపై అంతరిక్ష కేంద్రం ఏర్పాటు
- అక్కడే శాశ్వత నిర్మాణాలకు నిర్ణయం
- సామాన్యులకు చంద్రయాన్‌కు వెళ్లే అవకాశం
- భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించిన నాసా
- 2027నుంచి ప్రతినెలా చంద్రుడిపైకి యాత్రలు



**వాస్తవ తెలంగాణ:** అంతరిక్ష అన్వేషణలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ అమెరికా అంతరిక్ష ప్రయోగ సంస్థ నాసా సంచలన ప్రణాళికలను ప్రకటించింది. ఇక చంద్రుడిపై కేవలం అడుగుపెట్టడమే కాదు.. అక్కడే నివసించే యుగానికి శ్రీకారం చుడుతోంది. భూమి వెలుపల శాశ్వత మానవ నివాసం కలను నిజం చేయాలనే లక్ష్యంతో నాసా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోంది. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో అత్యాధునిక పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం తరహాలో, ప్రతి ఆరు నెలలకు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపే విధం గా ప్రణాళికలు రూపొందించింది. ఇంకా ముందుకు వెళ్తూ, 2027 నుంచి ప్రతి నెలా చంద్రయాత్రలను నిర్వహించాలనే లక్ష్యాన్ని నాసా పెట్టుకుంది. ఈ ప్రయాణాల కోసం ప్రైవేట్ కంపెనీల సహకారంతో రోవర్లు, ల్యాండర్లు పంపనున్నారు. సుమారు ₹1.82 లక్షల కోట్లు (20 బిలియన్ డాలర్లు) వ్యయంతో ఈ భారీ ప్రాజెక్టును మూడు దశల్లో అమలు చేయనున్నారు.



**మొదటి దశలో..**

అంతరిక్షంలో పరీక్షల కోసం అవసరమైన పరికరాలు, రోవర్లను చంద్రునిపైకి పంపడం

**రెండవ దశలో..**

వ్యోమగాములు నివసించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు

**మూడో దశలో..**


దీర్ఘకాల నివాసానికి అవసరమైన శాశ్వత వ్యవస్థల నిర్మాణం

2029 నాటికి అంతరిక్ష కేంద్రం ప్రాథమిక కార్యకలాపాలు ప్రారంభమవుతాయని నాసా వెల్లడించింది. తమ లక్ష్యం కేవలం చంద్రుడిపై జెండా పాతడమే కాదని, అక్కడే మానవ జీవనాన్ని స్థాపించడం అని నాసా నిర్వాహకుడు జారెడ్ ఐజాక్‌మన్ స్పష్టం చేశారు. అలాగే సామాన్యులను మూన్ వద్దకు తీసుకువెళ్లే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు.

# అంకూషాపూర్ సెయింట్ అండ్రూస్ చర్చిపై కబ్జాదారుల పంజా: అర్ధరాత్రి జేసీబీలతో ప్రహరీ కూల్చివేత!

## ఘట్కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంస్థ జనరల్ సెక్రెటరీ పాస్టర్ పవన్ కుమార్





**వాస్తవ తెలంగాణ:** ఘట్ కేసర్ ప్రతినిధి / మార్చి 25: మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పరిధిలోని అంకూషాపూర్ గ్రామం వద్ద గల సెయింట్ అండ్రూస్ చర్చి (ఫెలోషిప్ ఆఫ్ ప్రొఫెషనల్ వర్కర్స్ ప్రహరీ గోడను అక్రమంగా కూల్చివేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంస్థ జనరల్ సెక్రటరీ బి.బి. పవన్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఘట్కేసర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులతో కలిసి ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించి, అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ చర్చి భూమిని ఆక్రమించుకునే ఉద్దేశంతోనే మంగళవారం తెల్లవారుజామున కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో ప్రహరీ గోడను కూల్చివేశారని పవన్ కుమార్ ఆరోపించారు. కూల్చిన చోట మొరం, తారు రోడ్డు వ్యర్థాలను పోసి భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించారని వారు పేర్కొన్నారు. 1982లో సర్వే నంబర్ 245, 246, 255, 256, 257లలో సుమారు 6 ఎకరాల 10 గుంటల స్థలాన్ని కొనుగోలు చేసి చర్చి నిర్మాణం చేపట్టారు. నాటి నుండి ఇక్కడ నిరంతరం ప్రార్థనలు జరుగుతున్నాయి అని తెలిపారు. గతంలో రహదారి విస్తరణ కోసం చర్చి యాజమాన్యం స్వచ్ఛందంగా 29 గుంటల భూమిని ప్రభుత్వానికి అప్పగించింది. మిగిలిన భూమి అంతా చర్చి ఆధీనంలోనే ఉందని, అయినప్పటికీ దౌర్జన్యంగా గోడలు కూల్చి భయభ్రాంతులకు గురిచేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని, బాధ్యులైన దుండగులను గుర్తించి శిక్షించాలని వారు కోరారు.

ఈ విషయమై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఘట్కేసర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎఫ్రాయిమ్, జనరల్ సెక్రటరీ ఎడమ మార్టిన్, ప్రముఖులు విజయానంద్, రంజిత్ జాషువా, డాక్టర్ సుమన్, ఆనంద్, పాస్టర్లు సంజీవయ్య, అశోక్, ప్రదీప్, టైగా మరియు సిబ్బంది కర్ణాకర్, పరశురాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనలు నడిపితే చర్యలు తప్పవు మెండోరా ఎస్సై సుహాసిని



**వాస్తవ తెలంగాణ:** బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 25: నిజామాబాద్ జిల్లా మెండోరా మండల కేంద్రంలోని వివేకానంద సర్కిల్ వద్ద బుధవారం రోజు మెండోరా పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్ " కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సుహాసిని మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ విల్లర్ నడిపే వారు కచ్చితంగా సీట్ బెల్ట్ ని వినియోగించాలని సూచించారు. రహదారిపై కుడి వైపునుండే ఓవర్టేక్ చేయాలని,ఎడమ వైపు వెళ్లి ప్రమాధానికి గురి కావద్దని,మద్యం సేవించి వాహనాలు నడిపితే రూపాయలు 10,000 జరిమానా లేదా జైలు శిక్ష తప్పదని. అన్నారు. మైనర్ లకు ఎట్టి పరిస్థితిలో వాహనాలు ఇవ్వొద్దని పేర్కొన్నారు. అతి వేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలకు దారితీస్తాయని ఎస్సై. జాదవ్ సుహాసిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్ మరియు పోలీసు సిబ్బంది,వాహనదారులు పాల్గొన్నారు.

# చిన్నారి ప్రసన్నకు 31.000 వేల రూపాయలు ఆర్థిక సాయం



**వాస్తవ తెలంగాణ:** కొడంగల్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధి మార్చి 25 నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం చిన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందినహొహొచిన్నారి ప్రసన్న తలసేమియా వ్యాధితో బాధపడుతోంది. ఈ విషయం తెలిసిన అభంగాపూర్ గ్రామ యువకులు మానవత్వాన్ని చాటుతూ తమ వంతు సహాయంగా 31,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ మంచి కార్యక్రమంలో గ్రామ యువతలో ఉన్న సేవాభావం, దయ, పరస్పర సహకారాన్ని ప్రతిబింబిస్తుంది. చిన్నారి ప్రసన్న ఆరోగ్యం మెరుగుపడేందుకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడనుంది. ఇదే స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని గ్రామాల ప్రజలు, దాతలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి ఆ చిన్నారికి ఆర్థిక సహాయం అందించాలని అభంగాపూర్ యువకులుహొహొకోరుతున్నారు. మన అందరం కలిసికట్టుగా సహాయం చేస్తే చిన్నారి ప్రసన్నకు కొత్త జీవితం ఇవ్వగలం చిన్న సహాయం గొప్ప ప్రాణ రక్షణ" అనే భావంతో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని కోరుకుంటున్నారు....

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అనుకూలంగా తమ పదవికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన వెల్గటూర్ మండల ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి



**వాస్తవ తెలంగాణ:** ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 25 మాజీ మంత్రి జీవన్ రెడ్డికి మద్దతుగా తమ పదవికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జగిత్యాల జిల్లా వెలగటూరు మండల ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సందర్భంగా గోపిక జితేందర్ రెడ్డిలు మాట్లాడుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అనుకూలంగా మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి మండల




# ఇంధన.. సంక్షోభం!

## కుప్పకూలిన ఆయిల్ సామ్రాజ్యాలు

ప్రస్తుతం ప్రపంచం మునుపెన్నడూ చూడని అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఒకవైపు మిడిల్ ఈస్ట్ యుద్ధం.. మరోవైపు రష్యాఉక్రెయిన్ ఘర్షణలు, అమెరికాలో ప్రమాదాలు వెరసి గ్లోబల్ ఎనర్జీ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. దీంతో మార్చి నెలలో రోజుకు దాదాపు 8 మిలియన్ బ్యారెల్స్ క్రూడ్ షార్టేజీ ఏర్పడిందని అంతర్జాతీయ ఇంధన సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుత సంక్షోభానికి గల ప్రధాన కారణాలను దేశాల వారీగా ఏ స్థాయిలో ఉన్నాయి ఇప్పుడు తెలుసుకుందాం. మధ్యప్రాచ్యంలో ఫిబ్రవరి 28న మొదలైన ఉద్రిక్తతలు మార్చి 1820 మధ్య పతాక స్థాయికి చేరాయి. ఇజ్రాయెల్ దాడికి ప్రతిచర్యగా ఇరాన్ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని కీలక ఇంధన కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేపట్టింది. అంతటితో ఆగని ఇరాన్.. ప్రపంచ చమురు సరఫరాలో 20% వాటా ఉన్న హార్ముజ్ జలసంధి మార్గాన్ని మూసివేయడంతో సరఫరా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది.

వాస్తవ తెలంగాణ:

- ఖతార్ నుంచి రష్యా వరకూ ఇదే పరిస్థితి
- ప్రపంచం ఎన్నడూ చూడని విపరీతాలు
- రష్యా–ఉక్రెయిన్ ఘర్షణలు, దాడులు
- అమెరికా, ఇజ్రాయెల్,ఇరాన్ యుద్ధం
- మూతపడ్డ హార్ముజ్ జలసంధి
- వరల్డ్‌లోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ కాంప్లెక్స్‌పై ఇరాన్ దాడి
- సౌదీ అరేబియాలోని క్రూడ్ ఆయిల్ కేంద్రాలపై దాడులు
- అమెరికాలోని రిఫైనరీలో భారీ పేలుడు
- పలు దేశాలకు నిలిచిపోయిన క్రూడ్ ఆయిల్ దిగుమతి
- ఫలితంగా పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత
- బంకుల ముందు పెద్ద ఎత్తున వాహనదారుల క్యూ
- ఒక్కొక్కటిగా మూతపడుతున్న పెట్రోల్ బంకులు



## అమెరికా.. టెక్సాస్ రిఫైనరీ ప్రమాదం

భౌగోళిక రాజకీయ కారణాలు కాకపోయినప్పటికీ.. అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్న భారీ వాలెరో రిఫైనరీలో మార్చి 23న జరిగిన పేలుడు ప్రపంచ మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. రోజుకు 4లక్షల 35వేల బ్యారెళ్ల సామర్థ్యం ఉన్న ఈ ప్లాంట్ మూతపడటంతో పెట్రోల్, డీజిల్ ఉత్పత్తి ఒక్కసారిగా తగ్గిపోయింది. మొత్తంగా ప్రపంచంలో క్రూడ్ తయారీకి కేంద్రాలుగా ఉన్న దేశాల్లో అనేక కారణాల కారణంగా తగ్గిన లేదా నిలిచిపోయిన ఉత్పత్తి ఇప్పుడు భారత్ వంటి దిగుమతిపై ఆధారపడే దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. జస్ట్ ఒక్క నెల కూడా వార్ పూర్తి చేసుకోకుండానే పెట్రోల్ నో బోర్డులు కనిపిస్తున్నాయ్ అంటే ఎఫెక్ట్ ఎంత లోతుగా ఉందనేది అర్థం చేసుకోవచ్చు.

## రష్యా-ఉక్రెయిన్ డ్రోన్ దాడులు..

తూర్పు యూరప్‌లో ఉక్రెయిన్ తన వ్యూహాన్ని మార్చి రష్యా ఆర్థిక మూలాలను దెబ్బతీస్తోంది. మార్చి 21న సరతోవ్ రిఫైనరీని, మార్చి 23న ఉఫా రిఫైనరీ, ప్రిమోర్స్క్ ఆయిల్ టెర్మినల్‌ను ఉక్రెయిన్ డ్రోన్లు ధ్వంసం చేశాయి. దాదాపు 300 డ్రోన్లతో జరిగిన ఈ దాడుల వల్ల రష్యా క్రూడ్ నిల్వలు అగ్నిప్రమాదానికి గురయ్యాయి. ఇది రష్యా నుంచి భారత్ వంటి దేశాలకు వచ్చే చౌక చమురు సరఫరాకు పెద్ద అడ్డంకిగా మారింది.



## ఖతార్..

ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ కాంప్లెక్స్ అయిన 'రాస్ లఫ్ఫాన్'పై ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. దీనివల్ల ఖతార్ ఎగుమతి సామర్థ్యం 17% పడిపోయింది. ఇది కోలుకోవడానికి కనీసం 3 నుంచి 5 ఏళ్లు పట్టవచ్చని తేలింది.

## సౌదీ అరేబియా, కువైట్..

సౌదీలోని యన్బు రిఫైనరీ, కువైట్‌లోని మీనా అల్‌అహ్మదీ వంటి కీలక కేంద్రాలపై డ్రోన్ దాడులు చేసింది ఇరాన్. దీంతో క్రూడ్ ఆయిల్ ఎగుమతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా..

## ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు.. ఈ మానసిక క్షోభ..
## విధి లేని పరిస్థితిలో పార్టీని వీడుతున్నా..
## మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఉద్వేగభరిత వ్యాఖ్యలు
## జీవన్ రెడ్డి వెంటే ఉంటామని ముక్తకంఠంతో నినదించిన కార్యకర్తలు



**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 24 : ఎట్టకేలకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ముందుగా కాంగ్రెస్ కండువా వేసుకొని, జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ నుండి అభిమానులు, కార్యకర్తలు, నాయకుల నినాదాల మధ్య స్థానిక జంబి హనుమాన్ ఆలయం వరకు కాలినడక వెళ్ళి కొబ్బరికాయ కాయ కొట్టి, పూజలు నిర్వహించి, స్థానిక బండారి గార్డెన్ వరకు వాహనంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభిమానులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..విధి లేని పరిస్థితిలో పార్టీని వీడుతున్నానని తెలిపారు. ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు.. ఈ మానసిక క్షోభ అనుభవించాలని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాల అనుబంధం వదులుకోవాలని ఎవరు కోరుకోరని అన్నారు. విధి లేని పరిస్థితిలో నిర్ణయం తీసుకున్నానని, నా ఈ స్థాయికి మిత్రులు, అభిమానులు, నాయకులు కార్యకర్తలు తోడ్పడ్డారని పేర్కొన్నారు. 1984 లో కాంగ్రెసు పార్టీలో చేరానని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలవడం ఓడటం సహజం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల నియోజకవర్గం ఐక్యతకు చిహ్నంగా ఉండేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితిలో సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు నిదర్శనం అన్నారు. 1996 శాసన సభ ఉప ఎన్నికల్లో 01 లక్ష ఓట్లు పోలైతే 54 వేల మెజార్టీతో గెలుపొందానన్నారు. ఉప ఎన్నికల్లో 73 శాతం ఓట్లతో గెలుపొందిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కెసిఆర్ పై 2006, 2008 పార్లమెంట్ ఉప ఎన్నికల్లో అధిష్ఠానం ఆదేశాల మేరకు పోటీ చేశానని, 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్ గెలుపొందితే, ఉత్తర తెలంగాణ జలాల్లో ఏకైక శాసన సభ్యుడిగా ఎన్నికయ్యానని పేర్కొన్నారు. ప్రజల పక్షాన ప్రజల గొంతుకను వినిపించానన్నారు. 2018 లో ఎమ్మెల్యేగా ఓడినా, 2019 ఉమ్మడి నాలుగు జిల్లాల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీగా గెలుపొందానన్నారు. శాసన మండలిలో ఏకైక సభ్యుడిగా ఒంటరి పోరాటం చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీ 65 స్థానాలు, ఒకటి సీపీఐ 07 గురు ఎంఐఎం సపోర్ట్ ఉండగా.. మెజారిటీ ఉండి కూడా బీఆర్ఎస్ పార్టీ పది స్థానాల్లో ఫిరాయింపులను ప్రోత్సహించిందన్నారు. దశాబ్ద కాలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దౌర్జన్యం చేసిన వారికి మళ్ళీ పార్టీలో స్థానం కల్పించారన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కులను దోచుకన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నాం.. మీ హక్కులకు భంగం కలుగనివ్వమని కేసి వేణుగోపాల్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారని తెలిపారు. జగిత్యాల మార్కెట్ కమిటీ మారు గంగారెడ్డి, రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి నియామకంలో అందరూ ఏకాభిప్రాయం తెలిపారని, సీఎం రేవంత్ రెడ్డిని కలసి మార్కెట్ కమిటీ చైర్మన్ ల ప్రతిపాదనలు అందజేయాగా వేం నరేంద్ర రెడ్డిని అప్పగించారని, ఈ విషయమై ఏమైంది అని అడిగితే నాది ఏముందీ నాది పోస్ట్ మాన్ ఉద్యోగం సిఎం ఏది చెప్తే ఆది చేస్తానని అన్నారని తెలిపారు. సీఎం అమెరికా పర్యటన నుండి తిరిగి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్టుల కోసం రెండో ప్రతిపాదన చేశారని పేర్కొన్నారు. దశాబ్దాల తరబడి నాకు అండగా నిల్చిన నాయకుడు అతి కిరాతకంగా హత్యకు గురైతే నేను స్పందించలా వద్దా.. అని ప్రశ్నించారు. ఓ కాంగ్రెస్ కార్యకర్త అతి దారుణంగా నది బజారులో చంపబడితే కనీసం సిఎం రేవంత్ రెడ్డి ఏం జరిగింది అని కూడా అడుగలేదన్నారు. నా స్థాయి ముఖ్యమంత్రి ఓదార్పు కోరునుకే స్థాయి కాదా..అని నిలదీశారు. కార్యకర్తల శ్రమతో ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చిందని, కనీసం కార్యకర్తకు అండగా నిలవాలా..వద్దా... అని ప్రశ్నించారు. ఈ బాధ జీర్ణించుకోలేక ఏఐసీసీకి లేఖ రాశానన్నారు. చనిపోయిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలువలసిన నైతిక బాధ్యత లేదా అని అడిగారు. మార్కెట్ కమిటీ ప్రతిపాదన నిలుపకుండా నియామకం చేపడితే బతికి ఉండేవారేమోనని, గంగారెడ్డి మరణంలో నాది బాధ్యత ఉంది అని భావిస్తున్నానన్నారు. రెండేళ్లు గడుస్తుందని మార్కెట్ కమిటీ నియామకం అయితే ఒక టర్మ్ పూర్తి అయ్యేదని అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా అడ్లూరి లక్ష్మణ్ సాక్షిగా ఉత్తర్వులు జారీ చేయమని చెప్పిన తర్వాత కూడా అమలు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. కార్యకర్తలు బలి అవుతుంటే వారికి అండగా నిలవకపోతే పార్టీలో ఏవిధంగా కొనసాగటం అని అడిగారు. దేవాలయాల కమిటీలో, ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలో కూడా మాకు కనీసం సమాచారం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో అరచకం చేసిన పోలీస్ యంత్రాంగంను మళ్ళీ తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాది అని భావన ఉండాల వద్దా అని అడిగారు. ఒకవైపు స్పీకర్ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫిరాయింపు విచారణలో ఉండగా, గాంధీ భవన్ లో స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహ రచన సమావేశంలో ఎమ్మెల్యే సమావేశం కావడం ఎంతవరకు సమంజసం అన్నారు. రాహుల్ గాంధీ జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ముందుకు వెళ్తుంటే, ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ ఫారం మీద పోటీ చేయడం దేనికి సంకేతం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గంలో కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు. ఈ వయసులో నాకు బయటకు వెళ్లలని లేదన్నారు. పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కల్సి ప్రయాణం చేద్దాం అంటారు..20 నెలలుగా నన్ను కించపరుస్తూ.. అడుక్కునే స్థాయికి తీసుకువస్తే ఏం చేయాలని ప్రశ్నించారు. మొన్నటి వరకు ప్రభుత్వం మాత్రమే ఎమ్మెల్యేకు అండగా ఉంది అనుకున్నానని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా జతగా మారిందన్నారు. ఇక మిగిలింది ఏముంది..పదవులు ఇచే శక్తి లేకున్న.. కానీ ఆత్మ గౌరవం కాపాడాల వద్దా అని అడిగారు. మీనాక్షి నటరాజన్ 80 శాతం మీకే ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారన్నారు. శాసన మండలిలో ఒంటరి పోరాటం చేసిన నేను మంత్రి పదవికి అర్హుడిని కాదా అని ప్రశ్నించారు. సోనియా గాంధీ నిర్ణయం తీసుకున్నారని, పిసీసి అధ్యక్షుడిగా నన్ను సోనియా గాంధీ నిర్ణయించుకున్న తర్వాత మారుతుందా అని అడిగారు. పెట్టుబడి దారులు నాగార్జునసాగర్ ఉప ఎన్నికలు ఉన్నాయని వాయిదా వేశారని, పీసీసి అధ్యక్ష స్థాయి వ్యక్తిని నియోజకవర్గంలో నా హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి తీసుకువచ్చారన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎదగకుండా అణగదొక్కాలని రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని ఆరోపించారు. ఎదిరించి పోరాటం చేయం నాకు కొత్త కాదని, చంద్రబాబును, కెసిఆర్ ను ఎదిరించి పోరాటం చేశానని, రేవంత్ రెడ్డిని ఎదిరించి పోరాటం చేస్తానన్నారు. ఎదిరొస్తే పోయేది ఏముంది.. ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు.. ఈ మానసిక క్షోభ అనుభవించాలని ప్రశ్నించారు. నీ అడుగులకు మడుగులు ఒత్తేవారు కావాలి మీకు ఎదిరించే వారు వద్దని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా నడిచేవాడిని అణగదొక్కుంటున్నారని పేర్కొన్నారు. వేం నరేంద్ర రెడ్డి ఎవరు అని ప్రశ్నించారు. చిన్న రెడ్డినీ తనకు జరిగిన అవమానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన దిశగా తీసుకువచ్చారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాది..అడ్డు వస్తే తొక్కుత అంటున్నారు...ఎంత మందిని తొక్కుతారు అని నిలదీశారు. మమ్మల్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదన్నారు. నాలుగు దశాబ్దాలుగా అండగా నిల్చిన కార్యక్తలు నాకు తోడుగా నిలవాలని కోరారు. దేవుడు అవకాశం ఇస్తే జగిత్యాలను జాతీయ స్థాయిలో గుర్తు వచ్చేలా అభివృద్ధి చేస్తానన్నారు. రెండేళ్లు అవమానాలతో గడిచిపోయిందని, మిగిలిన రెండేళ్లు పోరాటం చేద్దాం అని పిలుపునిచ్చారు. మన హక్కుల కోసం, ధర్మ కోసం పోరాటం చేద్దాం..నాకు అండగా నిలువండి అని విజ్ఞప్తి చేశారు. నేను అనుభవించిన మానసిక క్షోభను వ్యక్తం చేశానని, నేను ముఖ్యమంత్రిని కావలనీ కోరుకోలేదన్నారు. మీ తొక్కుడు భరించలేక స్వేచ్ఛ కోరుకుంటున్నా..మమ్మల్ని బతుకన్నివ్వండి అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ కార్యకర్తల హక్కుల రక్షిస్తారని కోరుకుంటున్నానన్నారు. నా తోడు నిలిచేందుకు ముందుకు వచ్చే వారందరూ చేయి ఎత్తాలని పిలుపునివ్వగా, అభిమానులు, నాయకులు నినాదాలు చేస్తూ చేయి ఎత్తి మద్దతు తెలిపారు. రాజీనామా పత్రం విడుదల చేసి, కాంగ్రెస్ పార్టీ కండువా తీసేసి, ఆకు పచ్చ కండువా మెడలో కప్పుకున్నారు. కార్యకర్తలు.. అభిమానులు.. నాయకులు మాట్లాడుతూ..జీవన్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తాం..జీవన్ రెడ్డి వెంటే నడుస్తాం అని అన్నారు. జగిత్యాలలో మరో జైత్ర యాత్ర మొదలవుతుందన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి జీవన్ రెడ్డిని అవమానించిన తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ పార్టీ కి రాజీనామా చేస్తున్నామన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలుస్తూ, కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చిన జీవన్ రెడ్డికి మద్దతు నిలుస్తామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ వీడడం అంటే ఎంత బాధ ఉంటే వీడుతామో తెలుసుకోవాలని అన్నారు. జీవన్ రెడ్డి వెంట ఉండి సైనికులుగా పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన జీవన్ రెడ్డిని అవమాన పరుస్తూ, పార్టీ నుండి వెళ్ళిపోయేలా చేసిన వారికి అదే గతి పడుతుందన్నారు. 40 ఏళ్ల అనుబంధాన్ని తెగ్గిసిన వారికి అదే గతి పడుతుందని, కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభం అయిందన్నారు. జీవన్ రెడ్డి వెంటే ఉంటాం..జీవన్ రెడ్డి ఎక్కడ ఉంటే మేము అక్కడే ఉంటామని స్పష్టం చేశారు. పదవులు కాదు.. ఆత్మ గౌరవమే ముఖ్యం అన్నారు జీవన్ రెడ్డి పార్టీని వీడి పోవడంపై కన్నీరు పెట్టుకున్నారు. కాంగ్రెస్ పతనం జగిత్యాల నుండే ప్రారంభం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నీ కుటుంబంగా భావించామని, ఓపిక నశించి పార్టీ వీడాల్సి వస్తుందన్నారు. జగిత్యాల జిల్లా మండల అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఉప సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, జిల్లా ఫిషరీస్ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు, వందలాది మంది కార్యకర్తలు, సర్పంచులు, కౌన్సిలర్లు, బతికేపల్లి సర్పంచ్, మండల మాజీ అధ్యక్షులు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. బీర్పూర్ మాజీ ఎంపీపీ, యూత్ కాంగ్రెస్ స్టేట్ జెనరల్ సెక్రటరీ పదవితోపాటు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. యూత్ కాంగ్రెస్ జగిత్యాల్ అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జగిత్యాల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవికి, రాజీనామా.రాష్ట్ర మహిళా కార్యదర్శి రాజీనామా చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

# గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



**వాస్తవ తెలంగాణ:** సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25 సూర్యాపేట జిల్లా రానున్న వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి సమస్య రాకుండా చూడాలని సంబందిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. బుదవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలపై డిఆర్డిఓ, డిపిఓ, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్, మండల ప్రజా పరిషత్ అధికారులు, మునిసిపల్ కమీషనర్ లతో వేబేక్స్ కాన్ఫరెన్స్ సమావేశం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం గ్రామాలలో నీటి సమస్య లేకుండా అధికారులు కష్టపడి పని చేశారని అదే విదంగా ఈ సంవత్సరం కూడా వేసవిలో గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికి సక్రమంగా నీటి సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న 09 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుండి 818 అవాసాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని మిషన్ భగిరథ అధికారుల నివేదికల ప్రకారం గ్రీన్, ఎల్లో, ఆరెంజ్, రెడ్ కేటగిరీలుగా విభజించి నీటి సరఫరా చేయడం జరుగుతుందని గ్రీన్ కేటగిరీలో రోజుకు ఒక్కో మనిషికి 100 లీటర్లు చొప్పున 692 అవాసాలకు, ఆరెంజ్ కేటగిరీలో రోజుకు 80 లీటర్ల చొప్పున 107 అవాసాలకు, ఎల్లో కేటగిరీలో రోజుకు 21 నుండి 55 లీటర్ల చొప్పున 11 అవాసాలకు, రెడ్ కేటగిరీ కింద 08 అవాసాలు ఉన్నాయని తెలిపారు. ఆరెంజ్, ఎల్లో, రెడ్ కేటగిరీలో ఉన్న అవాసాలను గ్రీన్ కేటగిరీలోకి మార్చేందుకు రూరల్ వాటర్ సప్లయ్, మిషన్ గ్రిడ్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆరెంజ్, ఎల్లో, రెడ్ కేటగిరీలో ఉన్నా ఆవాసాల జాబితాను అన్నీ మండలాలకు పంపించి నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యమ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిదులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి సరఫరా సజావుగా జరిగేలా సంబందిత శాఖ అధికారులు మండల, గ్రామాల వారీగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. శనివారం వరకు అన్నీ మండలాలలో 2026 -- 27 సంబందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ తో పాటు ప్రత్యమ్నాయ చర్యలపై ప్రణాళికలు సిద్దంగా ఉండాలన్నారు. పంపులు, పైప్ లైన్ లీకేజీలు, ఓహెచ్ ఆర్ లలో లీకేజీలను గుర్తించడం జరిగిందని అధికారులు ప్రయారిటీ కింద మోటర్ల రిపేర్లు, హ్యాండ్ పంపుల రిపేర్లు చేయించాలని, గ్రామ పంచాయితీ ట్రాక్టర్లు, ట్యాంకర్లు పని చేయాలని, ఒకవేళ ఎక్కడైనా సరఫరా సమస్య తలెత్తినప్పుడు గ్రామ పంచాయితీ ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా చూసుకోవాలని తెలిపారు. ఎక్కడైతే రిపేర్లకు సంబందించిన ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నతధికారుల దృష్టికి తీసుకు వస్తే వెంటనే నిధులను మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయితీ స్థాయిలో క్లోరినైజేషన్ కోసం బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయితీకి మంచినీటి సహాయకుడిని నియమించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఎట్టి పరిస్తితిలో ఒక్కరోజు కూడా గ్రామాలకు మంచినీటి సరఫరా ఆగేది లేదని ఇందుకోసం అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈవో శిరీష, డిపిఓ యాదగిరి, మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసరావు, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి రాజీయే రాజమార్గం

## కె.నరసింహ ఐపిఎస్ ఎస్పీ సూర్యాపేట జిల్లా



**వాస్తవ తెలంగాణ:** సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25 .ఈ నెల 28 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా క్షేత్ర స్థాయి పోలీసు అధికారులతో ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తన కర్యాలయం నుండి ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు సూచనలు, సలహాలు అందించారు. రాజి పడదగిన కేసులను గుర్తించి కేసుల్లో ఉన్న ఇరు వర్గాల వారికి అవగాహన కల్పించాలని, దీని సద్వినియోగం చేసుకుని ఎక్కువమొత్తంలో కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం ఒ కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

# రోడ్లపై అప్రమత్తతే రక్షణ: సీఐ వెంకట్



**వాస్తవ తెలంగాణ:** సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఈరోజు సాయంత్రం సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు అరైవ్ అలైవ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ సీఐ వెంకట్ మాట్లాడుతూ.. డిఫెన్సివ్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం నిబంధనల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుల సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు పై

## -నిర్వహించిన ముందస్తు మాక్ డ్రిల్ ను పర్యవేక్షించిన
## -జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్





**వాస్తవ తెలంగాణ:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 25: కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువులో బుధవారం ముందస్తు వరద సహాయక చర్యల పై సమగ్ర మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ( ఎన్ డి ఆర్ ఎఫ్ ) సమన్వయంతో, జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ (డి డి యం ఎ) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమం వరద పరిస్థితుల్లో రక్షణ చర్యలు, శాఖల మధ్య సమన్వయం, స్పందన సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా , మాక్ డ్రిల్ లో వరదలో చిక్కుకున్న బాధితులను రక్షించే విధానాలను ప్రదర్శిస్తూ రెస్క్యూ బోట్లు, లైఫ్ జాకెట్లు, తాళ్ల సహాయంతో రక్షణ వంటి పద్ధతులను చూపించారు. మొత్తం 12 శాఖలు---అగ్నిమాపక, పోలీస్, వైద్య, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర విభాగాలు---చురుకుగా పాల్గొన్నాయి. మొత్తం 187 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తు సమయంలో సమన్వయం, తక్షణ స్పందన, ప్రజల అవగాహన అత్యంత కీలకమని పేర్కొన్నారు. మాక్ డ్రిల్ ద్వారా ప్రజల రక్షణపై అవగాహనప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఎలా సురక్షితంగా రక్షించాలో తెలియజేయడానికి నేషనల్ డిసస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ( ఎన్ డి ఆర్ ఎఫ్ ) బృందాల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని మాక్ డ్రిల్‌ల ద్వారా ప్రజల్లో అప్రమత్తత పెంపొందించడం ముఖ్యమని తెలిపారు. విపత్తు సంభవించినప్పుడు భయపడకుండా, సరైన చర్యలు తీసుకుంటే ప్రాణ నష్టం తగ్గించవచ్చని ఆయన అన్నారు. మాక్ డ్రిల్ ద్వారా కలిగిన అవగాహన:ప్రమాద సమయంలో వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలే విధానంవరదలు, తుఫానుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలుచిక్కుకుపోయిన వారిని రక్షించే పద్ధతులుఅత్యవసర సేవలను ఎలా సంప్రదించాలి అనే సమాచారంగాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించే విధానం తదితర వాటి పై అవగాహన, ఇటువంటి మాక్ డ్రిల్‌లు ప్రజలకు ప్రత్యక్ష అనుభవాన్ని అందించి, విపత్తుల సమయంలో సమర్థంగా స్పందించే సామర్థ్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను, ఆస్తులను రక్షించుకోవచ్చని సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణ రక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఇటువంటి మాక్ డ్రిల్‌ల ద్వారా ప్రజలకు , అధికారులకు విపత్తు సమయంలో ఎలా స్పందించాలో స్పష్టమైన అవగాహన కలుగుతుందని తెలిపారు. అలాగే నేషనల్ డిసస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ( ఎన్డీఆర్ఎఫ్ ) బృందాలు వేగవంతంగా స్పందించి ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి, విపత్తుల సమయం లో ఎలా ఎదుర్కోవాలో ముందుగానే అవగాహన కలిగివుండి అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఈ మాక్ డ్రిల్ లో అదనపు కలెక్టర్ విక్టర్, అడిల్ ఎస్పీ చైతన్య రెడ్డి, డిప్టి కమాండర్ డోల్ సింగ్, యన్ డి యార్ బృందం, జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్, ఆర్డిఓ వీణ , తహసిల్దార్ హిమబిందు వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు అండగా నిలిచిన పరమేశ్వర్‌రెడ్డి..!

## ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా వ్యాపారాలు చేసుకునేలా అవకాశం





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ ప్రాంతంలో వీధి వ్యాపారులకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి అండగా నిలిచారు. వీధి వ్యాపారులు రోడ్డున పడకుండా ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసి యథావిధిగా వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పించారు. ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డులో ఉన్న వరంగల్ బస్టాప్‌ను ఉప్పల్ నల్లచెరువు ప్రాంతానికి తరలించనున్నారు. దీంతో నల్ల చెరువు ప్రాంతంలో ఉన్న వీధి వ్యాపారులను అక్కడి నుంచి వేరే ప్రాంతానికి వెళ్లాలని ఇటీవల ట్రాఫిక్ పోలీసులు ఆదేశించారు. వీధి వ్యాపారులు ఇదే విషయాన్ని పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఏళ్ల తరబడి ఇక్కడనే చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నట్టుగా వాపోయారు. దీంతో పరమేశ్వర్‌రెడ్డి బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్ ,ఇన్‌స్పెక్టర్‌లు రామలింగ రెడ్డి ,నాగరాజు తో మాట్లాడారు. వారితో కలిసి నల్లచెరువు వద్ద వీధి వ్యాపారాలు చేసే స్థలాన్ని అధికారులతో కలిసి పరమేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ట్రాఫిక్ అధికారుల సూచన మేరకు అదే ప్రాంతంలో ట్రాఫిక్ కు ఆటంకం లేకుండా వ్యాపారాలు చేసుకునేలా స్థలాన్ని చూపించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో విధి వ్యాపారులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం నిర్వహించినప్పుడు ప్రజల సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కి.రవికుమార్



**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 25): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని అక్కారం మరియు ఘనపురంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు ఇట్టి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ తెలిపారు. బుధవారం అచ్చంపేట మండలంలోని అక్కారం మరియు గణపురంలో గ్రామాలలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, మరియు ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే రవికుమార్ మాట్లాడుతూ చెంచుల కోసం ప్రతి ఆవాసంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, కావున ప్రజలందరూ ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అక్కారం మరియు గణపురం లో 85 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, అనంతరం వారికి మందులు పంపిణీ చేశారు.ప్రాథమిక దశలో గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించడం వల్ల క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని, క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని డి ఎం హెచ్ ఓ తెలిపారు, పోషకాహార కిట్టును పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. గర్భవతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు, అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రికి ఆరోగ్య పరీక్షలకు వెళ్ళినప్పుడు 102 వాహన సేవలు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఎ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్, పీఎం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి, అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్, పర్యవేక్షకులు పి హెచ్ ఎన్ బాలేశ్వరమ్మ, ఆరోగ్య కార్యకర్తలు పీఎం జన్మాన్ స్టాఫ్ నర్స్ అనిల్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రవణ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**వాస్తవ తెలంగాణ:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 25: రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్ సి)ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో శుభ్రత, వైద్య సిబ్బంది సమయపాలన, రోగుల పట్ల వ్యవహార శైలి వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో వైద్యాధికారి సాయి ఈశ్వరి, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

# వెల్గటూర్ పీహెచ్ సి లో హెల్త్ క్యాంప్: ప్రారంభించిన సర్పంచ్ బండమీది కవిత గోపి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి ఉప సర్పంచ్ గండ్ర ప్రతాపరావు



**వాస్తవ తెలంగాణ:** మార్చి 25ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక' లో భాగంగా రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి )లో బుధవారం ఉచిత హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గండ్ర ప్రతాప్ రావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని, గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి వచ్చిన రోగులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి, నక్క సురేష్,బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,గుమ్ముల అజయ్,మెడికల్ ఆఫీసర్ తేజస్విని,వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిరికొండలో వైభవంగా శివపార్వతుల కల్యాణం

**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 25 : కథలాపూర్ మండలం సీరికొండ గ్రామంలోని శ్రీ మహాదేవ స్వామి శివాలయంలో బుధవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో పార్వతీ, పరమేశ్వరులను వస్త్రాలు, ముత్యాలు, ఆభరణాలు, వివిధ రకాల పూలతో దివ్యమనోహరంగా అలంకరించారు. శివపార్వతుల కల్యాణ వస్త్రాలను వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాలతో గ్రామ వీధుల్లో ఊరేగించిన అర్చకులు ఆలయంలో అధిష్ఠింపజేశారు. సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలిపూజలతో అర్చకులు కల్యాణతంతు ప్రారంభించారు. నూతన వధూవరులు శివ పార్వతులకు కల్యాణ వస్త్రాలు అందజేశారు. పరమేశ్వరుడికి





యజ్ఞోపవీతధారణ పర్వాలు జరిపిన అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదానతంతు నిర్వహించారు. నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు. స్వామి, అమ్మవార్ల శిరస్సులపై ముత్యాల తలంబ్రాలను అర్చకులు, గ్రామ పెద్దలు వేదోక్త పఠనాల నడుమ అలంకరింపజేసే ఆధ్యాత్మిక ఘట్టాలు భక్తుల జయజయ ధ్వానాల నడుమ వైభవంగా కొనసాగాయి. అనంతరం నిర్వాహకులు ప్రతి ఒక్కరికీ అన్నప్రసాదం అందజేశారు. ఒక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముదాం రవి, ఉప సర్పంచ్ చిట్కూరి మల్లయ్య, సోమసూత్రం విశ్వనాథం, అల్లె రాందాస్, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కోటిలింగాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి : ఢిల్లీ పార్లమెంట్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**వాస్తవ తెలంగాణ:** ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 25 శాతవాహనుల తొలి రాజధాని చరిత్రక ఆధ్యాత్మిక క్షేత్రం అయినా కోటిలింగాలను పర్యాటక కేంద్రంగా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి జరపాలని ఢిల్లీ పార్లమెంట్లో మంగళవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గళం వినిపించారు జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం కోటిలింగాలకు ఎంత ఘన చరిత్ర ఉందని దానిని గుర్తించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఆ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని ఎంపీ వంశీకృష్ణ వివరించారు కోటిలింగాల చరిత్ర శాతవాహనుల పరిపాలించిన తొలి రాజధానిగా భావితరాలకు తెలిసేలా ప్రణాళికలు రూపొందించాలని అలాగే పెద్దపెల్లి జిల్లాలో అద్భుత కళ కట్టడాలకు నిలయమైన చరిత్రకా కట్టడాలు వల మూలికల ఔషధ క్షేత్రంగా విభిన్న జాతుల వృక్షాలతో ప్రకృతి ప్రేమికులని ఆకట్టుకునే రామగిరి కిల్లా కు నిధులు కేటాయించి అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఎంపీ వంశీకృష్ణ కోరారు ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా గుర్తించి నిధులు కేటాయించాలని ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన తెలంగాణపై వివక్ష చూపుతో కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎంపీ వంశీ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కోటిలింగాలను రామగిరి ఖిల్లా ను టూరిజం హబ్ గా గుర్తించి నిధులు కేటాయించాలని కోరారు పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధి కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

